RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

ఒక్కపూట బడులు మార్చి 16 నుంచి 2



| నిజామాబాద్ Nizamabad | సంపుటి : 03 Vol: 03 | సంచిక : 55 Vol: 55 | మార్చి 13 శుక్రవారం 2026 March 13 Fryday 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి Editor : rachamallu madhavi | పేజీలు 08 Pages 08 | వెల : రూ. 6.00 Cost: Rs 6.00 |
|---|---|---|---|---|---|---|



## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

- పోలీస్ శాఖ పాత్ర కీలకం..
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్ జన సంఘర్షణ:** 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఈ ప్రయాణంలో శాంతిభద్రతల

➤ మిగతా 2వ పేజిలో..

## న్యాయవ్యవస్థపై వివాదాస్పద పాఠ్యాంశం

**రచయితలను దూరం పెట్టాలని సుప్రీంకోర్టు ఆదేశం**

**న్యూఢిల్లీ జన సంఘర్షణ:** ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యపుస్తకంలో 'న్యాయ వ్యవస్థలో అవినీతి' అనే వివాదాస్పద అంశాన్ని చేర్చడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. జస్టిస్ సూర్యకాంత్

➤ మిగతా 2వ పేజిలో..



## హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్

**ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ జన సంఘర్షణ:** భాగ్యనగరానికి మరో అంతర్జాతీయ సంస్థ చేరింది. హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన నెట్‌ఫ్లిక్స్ 'ఐలైన్ స్టూడియోస్' (జుఎవశ్రీఱఅవ ౕబసఱశీం) కార్యాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నెట్‌ఫ్లిక్స్ రాకతో హైదరాబాద్‌కు హాలీవుడ్ స్థాయి గుర్తింపు లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. గతంలో చెన్నైలో ఉన్న చిత్ర పరిశ్రమను ఎన్టీఆర్, ఏఎన్నార్ వంటి మహనీయులు హైదరాబాద్‌కు తీసుకువచ్చారని గుర్తుచేస్తూ, ఇప్పుడు ప్రపంచ స్థాయి సాంకేతికతను ఇక్కడికి తీసుకురావడమే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'ఫ్యూచర్ సిటీ'లో నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు అవసరమైన భూమిని కేటాయించడానికి సిద్ధంగా ఉన్నామని సీఎం ప్రకటించారు. నెట్‌ఫిక్ తన కార్పొరేట్ కార్యాలయాన్ని

➤ మిగతా 2వ పేజిలో..

## 14 నుంచి పదో తరగతి పరీక్షలు

**పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**



**హైదరాబాద్ జన సంఘర్షణ:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 14 (శనివారం) నుండి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 16వ తేదీ వరకు కొనసాగే ఈ పరీక్షల కోసం విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఏడాది మొత్తం 5,17,727 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, వీరి కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 1,582 ప్రభుత్వ పాఠశాలల్లో, 1,094 ప్రైవేట్ పాఠశాలల్లో సెంటర్లు ఉన్నాయి. పరీక్షలు

➤ మిగతా 2వ పేజిలో..

## దేశంలో పెరుగుతున్న గ్యాస్ సంక్షోభం

**హోంశాఖ కీలక సమీక్ష**



**న్యూఢిల్లీ జన సంఘర్షణ** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల ప్రభావం దేశంలోని వంటగ్యాస్ సరఫరాపై స్పష్టంగా కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా గ్యాస్ ఏజెన్సీల వద్ద వినియోగదారులు బారులు తీరుతుండటంతో పాటు, ముఖ్యంగా వాణిజ్య సిలిండర్ల కొరత తీవ్రమైంది. ఈ పరిస్థితుల్లో బ్లాక్ మార్కెట్ విక్రయాలను అరికట్టేందుకు కేంద్ర

➤ మిగతా 2వ పేజిలో..

## షరతులకు అంగీకరించాల్సిందే..

- ముదురుతున్న పశ్చిమాసియా యుద్ధం
- వెనక్కి తగ్గుతామన్న ఇరాన్




**టెహ్రాన్ జన సంఘర్షణ:** ఇరాన్ మరియు ఇజ్రాయెల్-అమెరికా కూటమి మధ్య జరుగుతున్న యుద్ధం 13వ రోజుకు చేరుకుంది. పరస్పర క్షిపణి మరియు డ్రోన్ దాడులతో ఇరుపక్షాల మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధ విరమణ జరగాలంటే తమ డిమాండ్లను అంగీకరించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. తమ దేశ భద్రతకు పూర్తి గ్యారెంటీ ఇవ్వాలని, తమ న్యాయపరమైన హక్కులను ప్రపంచం గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్ మరియు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు కూడా వివరించినట్లు ఆయన తెలిపారు. మరోవైపు, సముద్ర మార్గాల్లో దాడులు తీవ్రతరమయ్యాయి. పర్షియన్ గల్ఫ్‌లో ఇరాక్ తీర సమీపంలో చమురు సేకరిస్తున్న రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి జరిగింది. పేలుడు పదార్థాలతో కూడిన ఈ బోటు అమెరికాకు చెందిన 'సేఫ్ సీ విష్ణు', గ్రీస్‌కు చెందిన 'జెఫిరోస్' నౌకలను ఢీకొట్టడంతో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఒక భారతీయుడు ప్రాణాలు కోల్పోగా, 38 మంది సిబ్బందిని సహాయక బృందాలు రక్షించాయి. ఈ దాడికి తామే బాధ్యులమని ఇరాన్ ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ పరిణామాలపై తీవ్రంగా స్పందించారు. ఇరాన్ తన అణు ఆయుధాల తయారీని తక్షణమే నిలిపివేయాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా అమెరికా డిమాండ్లకు లొంగకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ట్రంప్ హెచ్చరించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు, గ్యాస్ మరియు ఎరువుల కొరత ఏర్పడి ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడుతోంది.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
13 శుక్రవారం, మార్చి 2026

# హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్

**మొదటిపేజీ తరువాయి..** కూడా ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని ఆయన ఆహ్వానించారు. బాహుబలి, కల్కి, ఆర్ఆర్ఆర్ వంటి చిత్రాలతో తెలుగు సినిమా సాంకేతికంగా ఎంతో ఎదిగిందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థల భాగస్వామ్యంతో మరిన్ని అద్భుతాలు సృష్టించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచంలోని టాప్ 500 కంపెనీలను రాష్ట్రానికి రప్పించే ప్రయత్నంలో భాగంగా పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ మరియు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ సీఈఓ జెఫ్ షాపిరో, మరియు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# 14 నుంచి పదో తరగతి పరీక్షలు

**మొదటిపేజీ తరువాయి..** ప్రతిరోజూ ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతాయి. విద్యార్థులు కనీసం గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. నిబంధనల ప్రకారం ఉదయం 9:35 గంటల వరకు (5 నిమిషాల ఆలస్యం) మాత్రమే విద్యార్థులను అనుమతిస్తారని, ఆ తర్వాత వచ్చే వారికి ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. విద్యార్థులతో పాటు పరీక్షా సిబ్బంది, ఇన్విజిలేటర్లు, తనిఖీకి వచ్చే స్క్వాడ్ సభ్యులు కూడా మొబైల్ ఫోన్లను లోపలికి తీసుకురాకూడదని కఠిన ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించే సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేయడమే కాకుండా, పేపర్ లీకేజీల వంటి అక్రమాలకు పాల్పడితే ఉద్యోగం నుండి తొలగిస్తామని హెచ్చరించారు. పరీక్షలు జరుగుతుండగానే ఏప్రిల్ 1 నుండి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియను కూడా ప్రారంభించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# దేశంలో పెరుగుతున్న గ్యాస్ సంక్షోభం

**మొదటిపేజీ తరువాయి..** ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. గ్యాస్ బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుండి 25 రోజులకు పెంచడంతో పాటు, వాణిజ్య సిలిండర్ల సరఫరాను పర్యవేక్షించడానికి చమురు మంత్రిత్వ శాఖ ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేసింది. గృహ వినియోగదారులకు బుక్ చేసిన రెండున్నర రోజుల్లోనే సిలిండర్ అందేలా చూస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ప్రస్తుత సంక్షోభంపై కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి పరిస్థితులను సమీక్షించారు. గృహ వినియోగదారులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్యాస్ కొరత కారణంగా ముంబై, ఢిల్లీ, బెంగళూరు వంటి నగరాల్లో ఇప్పటికే అనేక హోటళ్లు, రెస్టారెంట్లు తాత్కాలికంగా మూతపడుతున్నాయి. ఆలయాలు, మఠాల్లో కూడా ఈ ప్రభావం కనిపిస్తుండగా, అయోధ్యలోని 'రామ్ రసోయి' అన్నదాన కేంద్రాన్ని కూడా తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చింది. దేశంలో సరిపడా నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందుల దృష్ట్యా ప్రత్యామ్నాయ ఇంధనాలు మరియు ఇండక్షన్ ప్లేట్ల వినియోగంపై దృష్టి సారించాలని ఐఆర్‌సీటీసీ (×=జుజ) తన కేటరింగ్ యూనిట్లను ఆదేశించింది.

# న్యాయవ్యవస్థపై వివాదాస్పద పాఠ్యాంశం

**మొదటిపేజీ తరువాయి..** నేతృత్వంలోని ధర్మాసనం ఈ అంశాన్ని రూపొందించిన ప్రొ. మైఖేల్ డానినో, సుపర్ణ దివాకర్ మరియు అలోక్ ప్రసన్న కుమార్‌లపై కఠిన ఆంక్షలు విధించింది. వీరికి భారత న్యాయవ్యవస్థపై సరైన అవగాహన లేదని లేదా విద్యార్థుల ముందు కోర్టుల ప్రతిష్ఠను దిగజార్చాలనే ఉద్దేశంతో వాస్తవాలను వక్రీకరించారని ధర్మాసనం అభిప్రాయపడింది. భవిష్యత్తులో పాఠ్యపుస్తకాల రూపకల్పనలో కానీ, ప్రభుత్వ నిధులతో నడిచే ఇతర బాధ్యతల్లో కానీ వీరిని భాగస్వామ్యం చేయకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను స్పష్టంగా ఆదేశించింది.

న్యాయ వ్యవస్థకు సంబంధించిన పాఠ్యాంశాలను రూపొందించేటప్పుడు కనీసం ఒక్క న్యాయ నిపుణుడిని కూడా సంప్రదించకపోవడంపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో, వారం రోజుల్లోగా మాజీ న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు మరియు ప్రముఖ విద్యావేత్తలతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. మరోవైపు, ఈ వివాదాస్పద పుస్తకంపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని కూడా కోర్టు తీవ్రంగా పరిగణించింది. కోర్టు తీర్పులను వక్రీకరిస్తూ అసత్య ప్రచారాలు చేసే వ్యక్తులు మరియు సంస్థలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఇప్పటికే ఈ అంశంపై ఎన్‌సీఈఆర్‌టీ బేషరతుగా క్షమాపణలు చెప్పి, సదరు పుస్తకాన్ని ఉపసంహరించుకున్నట్లు ధర్మాసనం గుర్తు చేసింది.

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..** పరిరక్షణ మరియు పోలీస్ శాఖ పాత్ర అత్యంత కీలకమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హోం శాఖ, పరిశ్రమలు మరియు ఐటీ శాఖలపై నిర్వహించిన ప్రీ-బడ్జెట్ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు రావాలంటే పటిష్టమైన శాంతిభద్రతలు ఉండాలని, ఈ విషయంలో అధికారులు ఏమాత్రం అలసత్వం వహించకూడదని ఆయన సూచించారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే క్రమంలో పోలీస్ శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా నిఘాను పటిష్టం చేసేందుకు సీసీ కెమెరాల నెట్‌వర్క్‌ను విస్తరించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం గ్రామీణ వ్యవసాయ ప్రాంతాల (రూరల్ అగ్రి రీజియన్) ఆర్థిక వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, ముఖ్యంగా ఎంఎస్ఎంఈ (మీవీజు) రంగాలను ప్రోత్సహించడం ద్వారా యువతకు ఉపాధి కల్పించి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (+జజ) ఏర్పాటులో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని, డేటా సెంటర్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) వినియోగాన్ని మరింత పెంచనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, సందీప్ కుమార్ సుల్తానియా, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సీవీ ఆనంద్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 16నుంచి ఒంటిపూట బడులు

**ఉత్తర్వులు జారీచేసిన విద్యాశాఖ**

**హైదరాబాద్, మార్చి12 :** తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు మార్చి 16 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతిరోజూ ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు జరుగుతాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం 12:30 గంటలకు భోజనం వడ్డించిన తర్వాత విద్యార్థులను ఇంటికి పంపిస్తారు. టెన్త్ ఎగ్జామ్స్ జరిగే స్కూళ్లలో షెడ్యూల్ మారుతుంది. అక్కడ మధ్యాహ్నం 1:00 గంట నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఒంటిపూట బడులు నిర్వహిస్తారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా యధావిధిగా ప్రత్యేక తరగతులు కొనసాగుతాయి. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు విద్యార్థులకు వేసవి సెలవులు ఉండనున్నాయి. తిరిగి 2026-27 విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానుంది. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

## ఉద్యోగం వచ్చేవరకు భార్యకు చేదోడువాదోడు

**ఎక్సైజ్ సిఐగా ఎన్నికయ్యాక భర్తకు వేధింపులు**

**భార్య వేధింపులు తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య**

**నేరెడ్ మెట్ పరిధిలో ఘటన..పోలీసులు దర్యాప్తు**

**హైదరాబాద్, మార్చి12 :** భార్య వేధింపులు తాళలేక భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం సృష్టించింది. నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీనగర్‌కు చెందిన నగెల్లి శ్రీనివాస్(41) ఓ ప్రైవేట్ ఉద్యోగి. అతని స్వగ్రామం మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్. శ్రీనివాస్ 2012లో జ్యోతిని పెళ్లి చేసుకున్నాడు. ఈ దంపతులకు ఓ కుమారుడు ఉన్నాడు. భార్య గ్రూప్స్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు భర్త శ్రీనివాస్ చాలా హెల్ప్ చేశాడు. భర్త సహాయంతో జ్యోతి గ్రూప్స్‌లో విజయం సాధించి ఎక్సైజ్ సీఐగా నియమితులయ్యింది. ఉద్యోగం వచ్చిన తర్వాత భర్తను దూరం పెట్టడం స్టార్ట్ చేసింది. అంతే కాదు.. భర్తపై వరకట్నం వేధింపులు, విడాకుల కేసులు పెట్టింది. వేధింపులకు పాల్పడటంతో శ్రీనివాస్ తట్టుకోలేక పోయాడు. తీవ్ర మనస్తాపానికి గురై మంగళవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. 'భార్య వేధింపులు, కేసుల కారణంగా ఆత్మహత్య చేసుకుంటున్నాను' అని సూసైడ్ నోట్ రాశాడు. శ్రీనివాస్ సోదరుడు శివకృష్ణ ఇంటికి వచ్చి చూడగా అతను మృతిచెందినట్లు గుర్తించాడు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. సోదరుడి ఫిర్యాదు మేరకు శ్రీనివాస్ భార్య జ్యోతి సహా మరో 10 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అంబర్‌పేటలో కల్తీ పెరుగు స్వాధీనం

**హైదరాబాద్, మార్చి12** కల్తీ జాబితాలో పెరుగు కూడా చేరింది. నగరంలోని అంబర్‌పేటలో 2,500 కిలోల కల్తీ పెరుగును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పాలలో కాస్టిక్ సోడా వినియోగించి పెరుగు తయారు చేస్తున్నట్లు తనిఖీల్లో గుర్తించారు. అంబర్‌పేట పోలీసులు, ఖైరతాబాద్ టాస్క్‌ఫోర్స్, జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు కలిసి ఈ తనిఖీలు చేపట్టారు. పెరుగు శాంపిళ్లను ల్యాబ్‌కు పంపారు. పెరుగు తయారీదారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఆర్మూర్ స్టేషన్‌లో అగ్నిప్రమాదం

**అగ్నికి ఆహుతైన వాహనాలు**

**నిజామాబాద్, మార్చి12** నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో గతంలో పోలీసులు సీజ్ చేసిన దాదాపు 50 బైకులు, ఆటోలు, కార్లు దగ్ధమయ్యాయి. చెత్తను తగలబెట్టడంతో వాహనాలకు నిప్పు అంటుకున్నట్లు సమాచారం. అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి మంటలను అదుపు చేస్తున్నారు

## జిల్లాలో టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**అన్ని కేంద్రాలను సిద్ధం చేసిన అధికారులు**

**వరంగల్, మార్చి12 :** వరంగల్ జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 14 నుంచి ఏప్రిల్ 13 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఈ నెల 14 లోగా విద్యార్థులను పరీక్షలకు సమాయత్తం చేసే పనిలో జిల్లా విద్యా శాఖ నిమగ్నమైంది. జిల్లాలో పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఇప్పటికే పలుదఫాలుగా సమన్వయ సమావేశాలు నిర్వహించారు. అందుకు అనుగుణంగా విద్యాశాఖాధికారులు ఏర్పాట్లను సైతం పూర్తి చేశారు. ఈ ఏడాది జిల్లాలో 288 పాఠశాలల నుంచి మొత్తం 9,492 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పది ఫలితాల్లో జిల్లాను ముందంజలో ఉంచేం దుకు ఇప్పటికే ప్రణాళికబద్ధమైన

పటిష్టమైన చర్యలను విద్యా శాఖ చేపట్టింది. స్పెషల్ క్లాసులు, రివిజన్ క్లాసులు, నిపుణులతో విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహిస్తోంది. జిల్లాలోని 288 పాఠశాలల నుంచి 9,492 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఇందులో 4,932 మంది బాలురు పరీక్షలకు హాజరు కానుండగా 4560 మంది బాలికలు పరీక్షలు రాయనున్నారు. జిల్లాలో అన్ని వసతులతో కూడిన 47 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 47 మంది సీఎస్, 48 మంది డీవోలను, 47మంది సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. ప్రశ్నాపత్రాల బట్వాడ కోసం ఆరుగురు రూట్ ఆఫీసర్లు, మరో ఆరుగురు అదనపు రూట్ ఆఫీసర్లను నియమించారు. ముగ్గురు సభ్యులతో కూడిన మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను, 496 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఇక 22 పరీక్షా కేంద్రాల్లో శాశ్వత సీసీ కెమెరాలు ఉండగా, మిగిలిన 25 కేంద్రాల్లో తాత్కాలిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచి రాష్ట్ర స్థాయిలోనే జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారు. డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లతో పరీక్షలకు అనుమతిస్తారని, హెడ్మాస్టర్ల సంతకాలతో అవసరం లేదని డీఈవో రంగయ్య స్పష్టం చేశారు. వరంగల్ జిల్లాను పదవ తరగతి ఫలితాల్లో ముందంజలో ఉంచుతామని అన్నారు. ప్రత్యేకమైన ప్రణాళికతో విద్యార్థులను పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం చేసామని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలకు హాజరు కావాలన్నారు.

## పశువులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు

**నిజామాబాద్, మార్చి12 :** పశువులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు చేయిస్తే మూగ జీవాలకు వ్యాధులు దరి చేరవని కోటగిరి మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేస్తున్నామని ఆయన తెలిపారు. కోటగిరి మండలంలోని వలాభపూర్ గ్రామంలోని పశు వులకు గురువారం ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు చేశామన్నారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ రొ÷-టటె పుష్పవతి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుష్పవతి మాట్లాడుతూ గ్రామాల్లో పశువులకు డాక్టర్లు చేసే గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా చేయించాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పాడి పశువులతో రైతులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయిలు, విఠల్ పటేల్, పశు వైద్య సహాయకులు సుధీర్, సిబ్బంది భూమేష్, రైతులు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణకు చర్యలు

**జిల్లాకు 350ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపు**

**తిరుపతి, మార్చి12 :** కాలుష్య నివారణ చర్యల్లో భాగంగా జిల్లాకు 350ఎలక్ట్రిక్ బస్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించాయి. మంగళం 1, 2 డిపోలుగా విభజించి 50చొప్పున బస్సుల నిర్వహణ బాధ్యతలను వేర్వేరు ప్రైవేట్ సంస్థలకు అప్పగించనున్నారు. తొలివిడతగా నాలుగునెలల్లో 50 ఈకా ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. వీటికి పినాకిల్ ఈ-మొబిలిటీ సంస్థ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకుంది. తాజాగా మంగళం డిపోకే మరో 50బస్సులు కేటాయించడంతో ఆ డిపో పూర్తిగా గ్రీన్‌ఫీల్డ్‌గా మారనుంది. దాంతో బస్సుల కొనుగోలు, మౌలికసదుపాయాల ఏర్పాట్లకు నిధుల కేటాయింపుల్లో కేంద్రం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం భరిస్తాయి. ఈ క్రమంలో మంగళం డిపో నిర్వహణ బాధ్యతల నుంచి ఆర్టీసీ పూర్తిగా విరమించుకున్నట్లే. కాగా మంగళం డిపోలో ఎలక్ట్రిక్ బస్సు రీచార్జింగ్ స్టేషన్ కోసం రూ.7.6కోట్లు కేటాయించినట్లు తెలుస్తోంది. ఎస్పీడీసీఎల్ సంస్థ అండర్‌కేబుల్, ట్రాన్స్‌ఫార్మర్ వంటి పనులను మొదలుపెట్టనుంది. అదే విధంగా ప్రాంగణంలో సివిల్‌వర్కు, చార్జింగ్‌మిషన్‌ల అమరిక వంటి మౌలిక వసతులకు రూ.6.3కోట్లు కేటాయించారు. పనుల టెండర్ ప్రక్రియ ఈ నెల్లోనే పూర్తికానుంది. రెండో విడతలో తిరుమల డిపోకు 100, శ్రీకాళహస్తి డిపోకు 100, పుత్తూరు డిపోకు 50 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. దాంతో తిరుమలకు పూర్తిస్థాయిలో ఈవీ బస్సులే నడవనున్నాయి.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక



# పెళ్లిని వ్యాపారంగా మార్చిన యువతా మేలుకోండి !

❑ **లేదంటే ఒంటరితనమే మీకు మీరు వేసుకునే శిక్ష అవుతుంది**

మార్చి 12, (జన సంఘర్షణ):
ఈ రోజుల్లో మూడు పదుల వయసు దాటిన యువతి యువకులకు పెళ్లి ఎందుకు కావడం లేదు? ఎందుకు మూడు పదుల వయసు దాటినా ఏ ఒక్క సంబంధం కుదరడం లేదు ? దానికి కారణం దేవుడు కాదు. జాతకం కాదు. సమాజం కాదు. మీ అత్యాశ, మీ అహంకారం. మీ వ్యాపార దృష్టి.

**మొదట అబ్బాయిల సంగతి చూద్దాం**
రండి.అబ్బాయిల కోరికల చిట్టా కాదు కాదు పెళ్ళి అనే వ్యాపారంలో కోరుకునే లాభాల చిట్టా ..అమ్మాయి అందంగా ఉండాలి ఉద్యోగం చేయాలి, పెద్ద పెద్ద చదువులు చదివి ఉండాలి, లక్షలకు లక్షలు కట్నం తీసుకురావాలి, బంగారం, ఆస్తి కూడా ఉండాలి. అంటే ఏమిటి? అసలు మీకు భార్య కావాలా? లేదా అందం, జీతం, కట్నం, ఆస్తి అనే ప్యాకేజీ కావాలా? మీకు మీ జీవితాన్ని నడిపే శక్తి లేదా? మీ అసమర్థతను, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఒక అమ్మాయి డబ్బు కావాలా?

**ఇప్పుడు అమ్మాయిల సంగతి కూడా చెప్పాలి.** ఈరోజుల్లో అమ్మాయిలు ఏం తక్కువ కాదు రెండు ఆకులు ఎక్కువనే చదివారు అబ్బాయిలకంటే అబ్బాయి అందంగా ఉండాలి. నెలకు లక్ష రూపాయలు సంపాదించాలి, అత్తమామల దగ్గర ఉండకూడదు, పెళ్లైన వెంటనే వేరు కాపురం పెట్టాలి. పెద్ద పెద్ద ఆస్తులు ఉండాలి. అంటే ఏమిటి? మీకు భర్త కావాలా? లేదా రెడి మేడ్ లైఫ్ ప్యాకేజ్ కావాలా? ఇద్దరూ కలిసి పెళ్లిని బజార్‌లో అమ్మే సరుకులా మార్చేశారు. "ఇది సరిపోలేదు" "అది ఇంకా బెటర్ వస్తుంది" "ఇంకొంచెం ఆగితే మంచి మ్యాచ్ దొరుకుతుంది" అంటూ వయసు పెరిగిపోతుంది. సంబంధాలు తగ్గిపోతాయి.
చివరికి మిగిలేది ఒంటరితనం.
మూడు పదులు దాటాక అకస్మాత్తుగా బుద్ధి వస్తుంది:
"అయ్యో... నేను చాలా ఎక్కువగా ఆశించానేమో" "అయ్యో... మంచి సంబంధాలు వదులుకున్నానేమో" అప్పటికే ఆలస్యం. అప్పుడు చేసుకోవాలన్నా మీకు ముందుకు వచ్చే వాళ్లు ఉండరు. మీరు మీ షరతులు తగ్గించుకున్నా అప్పుడు మిమ్మల్ని నమ్మే వాళ్లు , మిమ్మల్ని చేసుకునేవాళ్ళు ఎవరు ఉండరు. "ఎందుకు ఇంత లేట్?" అనే ప్రశ్న మిగులుతుంది. ఇదే జీవిత సత్యం. పెళ్లి అనేది జీతాల పోటీ కాదు. అందాల ప్రదర్శన కాదు. ఆస్తుల లెక్క కాదు. పెళ్లి అనేది ఇద్దరూ కలిసి ఎదగడానికి, ఒకరిని ఒకరు అర్థం చేసుకోవడానికి జీవితాన్ని పంచుకోవడానికి.. ఓ యువతా...ఈరోజు మీకు ఉన్న ఎంపికలు రేపు ఉండవు. అత్యాశను ప్రేమ అనుకుంటే చివరికి మిగిలేది పశ్చాత్తాపమే. ఇప్పటికైనా గుర్తు పెట్టుకోండి: పర్ఫెక్ట్ మనిషి ఉండడు. పర్ఫెక్ట్ ప్యాకేజ్ అనేది మాయ. మంచి మనసు, అర్థం చేసుకునే గుణమే నిజమైన సంపద. లేకపోతే



మీరు పెళ్లిని వ్యాపారంగా చేసినందుకు జీవితం మిమ్మల్ని ఒంటరిగా నిలబెడుతుంది. గుర్తుపెట్టుకోండి మన అమ్మానాన్న ఎలా ఉన్నా మనకు నచ్చుతారు. మన తోబుట్టువులు ఎంత అందవికారంగా ఉన్నా మనకి ఇబ్బంది అనిపించదు. కానీ జీవిత భాగస్వామిని ఎంచుకునేటప్పుడు మాత్రం ఇంత అందంగా ఉండాలి, అంత లావుఉండాలి , ఇంత పొడుగు ఉండాలి, ఇంతే వయసు ఉండాలి. ఇలా వంద క్వాలిఫికేషన్స్ చూస్తాం.ఇది చాలా తప్పండి. అమ్మా నాన్నలు మనకెందుకు అందంగా కనిపిస్తారంటే అమ్మా నాన్నల మనసుని ప్రేమిస్తాం. కానీ జీవిత భాగస్వాముల శరీరాన్ని ప్రేమిస్తాం. అందుకే అందం అందం అని ఎగబడుతున్నాం. అందం శాశ్వతం కాదని గుర్తుపెట్టుకోండి. మంచి మనసున్న వారు ఏకంకండి ప్లీజ్. అందం అందం అని పాకులాడితే, ఆస్తి ఆస్తి అనే ఎగబడితే , కట్నం కట్నం అని కోరికలు పెంచుకుంటూ పోతే శాలరీలనీ , ప్యాకేజీలని అత్యాశలకు పోతే చివరికి మీ ముఖం చూసే మనిషికూడా ఉండడు. మీ జీవితంలోకి వచ్చే జీవిత భాగస్వామి ఉండదు. ఇది వార్నింగ్ అనుకోండి, సలహా అనుకోండి మీరేమనుకున్నా పెద్దవాడిగా నా సందేశం ఇదే..

**– రచన, అనువాదం మీ..**
**శ్రేయోభిలాశి..గంగాసాగర్ పిస్క**

# రుద్రూర్‌లో ప్రథమ చికిత్సల పేరుతో భారీగా వసూలు

❑ **మితిమీరుతున్న అనుభవ లేని ఆర్ఎంపి, పిఎంపీల ఆగడాలు !!**
❑ **వీరితోపల్లెటూర్లలో ప్రజల ప్రాణాలకు సంకటం ! పట్టణాలలో కార్పొరేట్ హాస్పిటల్లకు పంపటం వీరి దినచర్య !**

రుద్రూర్ మార్చ్ 12, (జన సంఘర్షణ)
రుద్రూర్ మండల కేంద్రంలో ఈ మధ్యకాలంలో ఆర్ఎంపి అత్యున్నత డాక్టర్‌గా అవతారం ఎత్తి ఒక వ్యక్తికి కుట్లు వేశారు. కుట్లు వేయడానికి సుమారు 1200 నుంచి సుమారు 2000 రూపాయల వరకు వసూలు చేసినట్టు ప్రజలు బోగట్ట, అర్హత లేని వైద్యులు కుట్లు వేసుకుంటూ కోర్సులు చదువుకున్న డాక్టర్లు చేసే ట్రీట్మెంట్ చేస్తూ ఇంజక్షన్లు వేస్తూ సెలైన్లు ఎక్కిస్తూ బాగానే వసూలు చేస్తూ ప్రజల పట్ల వసూళ్ల రాజాగా మారుతున్నారని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఇదే ట్రీట్మెంట్ గవర్నమెంట్ హాస్పిటల్ పోతే ఫ్రీగా అవుతుంది. కానీ అర్హత లేని ఆర్ఎంపి, పిఎంపి లు వైద్యులు (డాక్టర్ల) అవతారం ఎత్తి భారీగా వసూల్లు చేస్తూ ప్రజలను ముక్కుపిండి ఇబ్బంది పాలు చేస్తున్నారని పలువురు అంటున్నారు. ఫస్ట్ ఎయిడ్ చికిత్సలు చేయవచ్చు ! కానీ వైద్యులు చేసే చికిత్సల కన్నా మితిమీరి చికిత్సలు చేసి దండుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల వద్దకే మేము వస్తున్నాం అంటూ చెబుతూ ఇళ్లల్లోకి వెళ్లి చికిత్సల పేరుతో భారీగా వసూలు చేస్తున్నారని విమర్శలు



వినిపిస్తున్నాయి. నిజామా బాద్ జిల్లా లో ఒక మండలం, ఒక గ్రామం, అని కాక సుమారు అనేకచోట్ల ఇదే కొనసాగుతుందని అయితే ఈ విషయంకు ఫోన్లో జిల్లా వైద్య శాఖ అధికారికి వివరణ కోరగా జిల్లా వైద్య శాఖ అధికారి ఆఫీస్‌లో వచ్చి ఫిర్యాదు ఇస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు..!

# టీజీపీఎస్సీ ద్వారా వెంటనే సర్వేయర్ పోస్టులను భర్తీ చేయాలి

❑ **లక్షల్లో అభ్యర్థుల ఎదురుచూపులు.**

మార్చ్ 12 (జన సంఘర్షణ)
పుడమి ఫౌండేషన్ చైర్మన్ వెంకటపతి రాజు మాట్లాడుతూ టీజీపీఎస్సీ ద్వారా వెంటనే సర్వేర్ పోస్టులను భర్తీ చేయాలని డిమండ్ చేస్తున్నాము. బీ టెక్, ఎం టెక్ లు చేసి కూడా మేము లక్షలు పెట్టి కుటుంబం వదిలి చాలీ చాలని జీతంతో మేము చదివిన చదువుకు సంబంధం లేకుండా వేరే పనులు చేస్తున్నారు. ఇప్పటి వరకు గవర్నమెంట్ సర్వేయర్ల కొరతా చాలా ఉంది ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోన్ని మా సమస్యలు పరిష్కరిస్తుందని ఎదురుచూస్తున్నాము. ప్రభుత్వం రాక ముందు ఎన్నో హామీలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా అనేక ఉద్యోగాల



నోటిఫికేషన్లు విడుదల చేస్తున్న క్రమంలో సర్వే నోటిఫికేషన్ మాత్రం తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారు. కావున లక్షల్లో డబ్బులు వెచ్చించి సివిల్ సర్వేర్లుగా లక్షల్లో అభ్యర్థులు నిరుద్యోగులుగా మారిపోయారు. గెలవక ముందు హామీలు ఇచ్చి గెలిచాక హామీలను మురికి కాలువలో తొక్కేస్తున్నారు. బీ టెక్, ఎం టెక్ లు చేసి చేసి మేము ఆటోలు, క్యాబ్ లు, జొమాటోలో, షాపింగ్ మాలో, అడ్డ మీద లేబర్ పనులు, కాల్ సెంటర్లో, హోటల్లో, కిరాణా షాప్ లో, పెయింటింగ్ పనులు, వ్యవసాయం చేస్తున్నం. ప్రభుత్వం ఇప్పటికైనా మేము చదివిన చదువుకి టీజీపీఎస్సీ నోటిఫికేషన్ వేసి భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో భూత్పూర్ అశోక్, ఓబులేష్, కేశవ్, అశోక్, రాము, క్రాంతి, పరుశురాం, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# కల్దుర్కి గ్రామంలో చెట్ల నరికివేతపై గ్రామస్తుల ఆగ్రహం

కల్దుర్కి మండలం, మార్చి 12 ( జనసంఘర్షణ )
కల్దుర్కి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఉన్న చెట్లను నరికివేయడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎన్నాళ్లుగానో నీడనిచ్చే చెట్లను నరికివేయడం సరికాదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని యువత ఈ విషయంపై ఫారెస్ట్ రేంజ్ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ ఆయన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యాలయం ముందు ఉన్న చెట్లు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేవని, వాటిని నరికివేయడం వల్ల గ్రామస్తులకు ఇబ్బందులు కలుగుతున్నాయని చెబుతున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెట్ల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.





# గాంధీనగర్ డివిజన్ ముస్లిం మహిళలకు "రంజాన్ తొఫాలు"

❑ **కార్యక్రమంలో పాల్గొన్న గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్**

హైదరాబాద్ సిటిబ్యూరో /మార్చ్ 12 (జనసంఘర్షణ )



ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా ముస్లిం మైనారిటీ ప్రజలకు ప్రభుత్వం అందించే రంజాన్ కానుకలను సబర్మతి నగర్ బస్తీ వాసులకు గురువారం అందచేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ పాల్గొని రంజాన్ కానుకలు అందచేసారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షుడు డి.కుమార్, బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు సబర్మతి నగర్ బస్తీ వాసులు పాల్గొన్నారు.

# ఇల్లందులో వరుస చోరీలు

❑ **ఆరు తులాల బంగారం.నగదు అపహరణ**

భద్రాద్రి కొత్తగూడెం. ఇల్లెందు ప్రతినిధి:( జన సంఘర్షణ)
ఇల్లెందు పట్టణంలో దొంగలు మరోసారి హల్‌చల్ సృష్టించారు. ఒకేరోజు రెండు ఇళ్లలో చోరీలకు పాల్పడటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దొంగలు తాళాలు వేసి ఉన్న ఇళ్లనే లక్ష్యంగా చేసుకుని చోరీలకు తెగబడుతున్నట్లు తెలుస్తోంది.సంజీవ్ నగర్ ప్రాంతంలో ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు బీరువాను ధ్వంసం చేసి సుమారు ఆరు తులాల బంగారం, రూ.20 వేల నగదును ఎత్తుకెళ్లారు. అదే ప్రాంతంలోని రామాలయం పక్కన నివాసముంటున్న జానీ మియా ఇంట్లో కూడా దొంగలు చోరీకి పాల్పడి బంగారు ఆభరణాలను అపహరించారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఇటీవల దొంగలు ముందుగా రెక్కీ నిర్వహించి తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే సమయంలో పొరుగువారికి సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# పాఠశాలను తనిఖీచేసిన మండల విద్యాధికారి..

లింగంపేట్:మార్చ్ 12 (జనసంఘర్షణ)
మండలం కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాలను గురువారం మండల విద్యాధికారి అంజల్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. ప్రతీ విద్యార్థికి చదవడం, రాయడం రావాలని సూచించారు. విద్యార్థులు ప్రతీ రోజు బడికి వచ్చేలా చూడాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు విద్యార్థులకు మెనూ ప్రకారం ఆరోగ్యకర మైన ఆహారాన్ని వండాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థుల తరగతి బోధనను పరిశీలించారు. ఆయన వెంటఉపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయ బృందం, సీఆర్పీ ఉన్నారు.



# డిగ్రీ కళాశాలలో ఫైల్స్ తనిఖీ..

ఎల్లారెడ్డి.మార్చ్ 12 (జనసంఘర్షణ)
ప్రజా పాలన పరిపాలనలో ఫైల్స్‌ను ఆరెంజ్మెంట్స్ చేసుకొనుట అనే అంశంపై గురువారం తనిఖీ చేశారు. కళాశాల కార్యాలయంలో పరిపాలన ఫైల్స్‌ను, పాత రికార్డు ఫైల్స్‌ను ఏ విధంగా అమర్చుకోవాలి అనే విషయంపై తనిఖీ చేపట్టారు. ఈ ఆఫీస్ ఫైల్‌ను తనిఖీ చేశారు. ప్రజాపాలనలో ఆరవ రోజు ఈ తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం చంద్రకాంత్, అధ్యాపకులు జై శివకుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కామర్స్ కృష్ణ ప్రసాద్, కళాశాల సూపరిండెంట్ వసంత లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ వరుణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఒంటిపూట బడులపై విద్యాశాఖ అధికారిక ప్రకటన..

మార్చ్ 12 (జన సంఘర్షణ)
ఎండలు ముదురుతున్న నేపథ్యంలో రాష్ట్ర విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు మార్చి 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాలలు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పని చేస్తాయి. మధ్యాహ్నం 12:30 గంటలకు విద్యార్థులకు మిడ్ డే మీల్స్ వడ్డిస్తారు. పరీక్షా కేంద్రాలున్న పాఠశాలలు మాత్రం పరీక్షల రోజుల్లో మధ్యాహ్నం 1:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పనిచేస్తాయి.



# చివరి క్షణాల్లోనూ విడిపోని స్నేహం....

❑ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

భద్రాద్రి కొత్తగూడెం.ఇల్లెందు ప్రతినిధి :(జన సంఘర్షణ )





మహబూబాబాద్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. మరిపెడ మండలం లచ్య తండా పరిధిలోని ఎన్‌హెచ్-365 జాతీయ రహదారిపై జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరణంలో కూడా వీడని వీరి స్నేహం స్థానికులను కలిచివేసింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఉదయ్ కిరణ్(21), భిక్షం(22) అనే ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై మహబూబాబాద్ నుంచి మరిపెడ వైపు ప్రయాణిస్తున్నారు. చిన్ననాటి నుంచే కలిసి పెరిగిన వీరిద్దరూ ప్రాణ స్నేహితులుగా స్థానికులకు సుపరిచితులు. ఈ క్రమంలో మార్గమధ్యంలో గుర్తుతెలియని వేగవంతమైన వాహనం వారి వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదం తీవ్రంగా ఉండటంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి కారణమైన వాహనం ఆగకుండా అక్కడి నుంచి వెళ్లిపోయింది. ప్రమాదం అనంతరం మృతదేహాలను పరిశీలించిన సమయంలో ఇద్దరూ ఒకరినొకరు హత్తుకుని ఉన్న దృశ్యాలు కుటుంబ సభ్యులు, బంధువులను తీవ్ర ఆవేదనకు గురిచేశాయి. మరణంలో కూడా వీడని వీరి స్నేహం అక్కడున్న వారిని కలచివేసింది. సమాచారం అందుకున్న వెంటనే మరిపెడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు సమీప ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

# తెలుగు యూనివర్సిటీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

❑ వీసీ వెలుదండ నిత్యానందరావు చేతుల మీదుగా వివిధ పోటీల్లో గెలుపొందిన వారిని సన్మానించి, సర్టిఫికెట్స్ అందజేత

హైదరాబాద్, మార్చి 12(జన సంఘర్షణ):



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలోని సాయి నగర్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద కళల శాఖ, మహిళా భద్రతా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పరిపాలన భవనం, బాచుపల్లి ప్రాంగణంలో రసఝరి విద్యాత్మక కళాప్రదర్శన తెలంగాణా ప్రభుత్వం ప్రతిపాదించిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆచార్య ప్రొఫెసర్ వెలుదండ నిత్యానంద రావు, ప్రధాన వక్తలు ఆధ్యాత్మికవేత్త ప్రొఫెసర్ అనంత లక్ష్మి (రిటైర్డ్ ప్రొఫెసర్) రైల్వే డిగ్రీ కళాశాల, తెలుగు విభాగం అధిపతి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రజని హాజరయ్యారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి వీసీ చేతుల మీదుగా ఘనంగా సన్మానించి, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ..మహిళలు అన్ని రంగాల్లో తమ సత్తా చాటాలని,విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ స్ఫూర్తిని నింపారు. అలాగే నిరంతరాయంగా తమ సేవలు అందిస్తున్న మహిళా సిబ్బందిని ప్రత్యేకంగా సత్కరించడం అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం మహిళలు విద్య, ఉద్యోగాలు, వ్యాపార రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్నారని తెలిపారు. కొన్ని రంగాల్లో అయితే అబ్బాయిలకంటే అమ్మాయిలే ఎక్కువ ఆదాయం సంపాదిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళల గౌరవం, హక్కుల కోసం మహిళల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక విశ్వవిద్యాలయం మహిళలు చదువులో ముందుకు రావాలని అంతేకాకుండా స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి, రాజకీయాల్లో వారికి అవకాశాలు రావాలని ఆకాంక్షించారు. గతంలో ఆడబిడ్డ పుట్టినప్పుడు కుటుంబాలు ఆందోళన చెందేవని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితిని మార్చడానికి ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువచ్చిందని, అమ్మాయిల విద్యను ప్రోత్సహించామని చెప్పారు. గతంలో పెళ్లైన మహిళలు ఇంటి బయటకు వస్తే విమర్శలు ఎదుర్కొనేవారని గుర్తుచేశారు. అయితే డ్వాక్రా, మెప్మా వంటి స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల ఆర్థిక పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని వివరించారు. ఇప్పుడు మహిళలు వ్యాపారాల్లో ముందుకు వచ్చి కుటుంబాలకు ఆధారంగా నిలుస్తున్నారని, మహిళలు స్వయంగా ఉపాధి పొందుతూ కుటుంబంలో గౌరవం, గుర్తింపు పొందుతున్నారని ఆయన తెలియజేశారు. ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం లింగ సమానత్వం, మహిళా సాధికారత, సమాజంలో సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహించడానికి అంకితమైన ముఖ్యమైన సందర్భం అని అన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రతి రంగంలోనూ మహిళలు ముందుకు వచ్చి విశేష విజయాలు సాధిస్తున్నారని అన్నారు. మహిళలకు సమాజంలో మరింత గౌరవం, అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే విశ్వవిద్యాలయ అభివృద్ధిలో మహిళా ఉద్యోగుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక శాస్త్రాల పీఠం డీన్ ఆచార్య బీహెచ్. పద్మ ప్రియ, పరీక్షల నియంత్రణాధికారి డా. ఆదిలక్ష్మి, డా. రత్నశ్రీ, డా. రాధ, నోడల్ అధికారి మహిళా భద్రతా విభాగం డా. విజయపాల్ పాత్ లోత్, జర్నలిజం అధ్యాపకులు డా. షేక్ హసీనా, డా. షేక్ సమీర్, డా.వెంకటేశ్వర్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ సెంటర్ నిర్వాహకులకు అవగాహన..

రాజంపేట :మార్చి12 (జనసంఘర్షణ)



రాజంపేట మండలం కొండాపూర్ గ్రామంలో గల చికెన్, మటన్ షాప్ యజమానులకు గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి శ్రీజ, వార్డు సభ్యులు నామ్ రాజు, వస్రం తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్న చికెన్, మటన్ షాప్ యజమానులకు మ్యాకలు, గొర్రెల, కోళ్ల యొక్క వ్యర్థాల నిర్వహణ పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. వ్యర్థాలను గ్రామ శివారులో గుంతలు తీసి పూడ్చివేయాలని ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలు వేయడం వల్ల దుర్వాసన వెదజల్లడంతోపాటు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడు గోతి తీసి పూడ్చి పెట్టాలని సూచించారు.

# రాష్ట్ర గవర్నర్‌గా శివప్రసాద్ శుక్ల ప్రమాణస్వీకారం..

❑ లోకసభలో ప్రమాణ సకారం చేయించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

❑ తెలుగులో ప్రమాణస్వీకారం చేసిన గవర్నర్

మార్చ్ 12 (జన సంఘర్షణ)



తెలంగాణ రాష్ట్ర గవర్నర్గా శివప్రసాద్ శుక్ల బుధవారం లోక సభలో ప్రమాణస్వీకారం చేశారు. హైకోర్టు న్యాయమూర్తి, శివప్రసాద్ శుక్లాతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్గా విధులు నిర్వహించబోతున్న, శివప్రసాద్ శుక్ల తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యాంగ బద్ధంగా తాను విధులు నిర్వహిస్తానని గవర్నర్ శివప్రసాద్ శుక్ల ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

❑ ప్రయాణికుడు మర్చిపోయిన సెల్‌ఫోన్ తిరిగి అందజేత

ఖమ్మం సింగరేణి.ప్రతినిధి:(జన సంఘర్షణ )



గుంపెల్లగూడెం గ్రామానికి చెందిన ఆంగోత్ రాజు మాదారం నుండి ఇల్లెందు వరకు రోజువారీగా ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అతని ఆటోలో ప్రయాణించిన ఓ వ్యక్తి తన సెల్‌ఫోన్‌ను ఆటోలోనే మర్చిపోయి దిగిపోయాడు. దీనిని గమనించిన ఆటో డ్రైవర్ ఆంగోత్ రాజు వెంటనే ఆ ప్రయాణికుడిని వెతికి పిలిచి మరీ సెల్‌ఫోన్‌ను తిరిగి అందజేశాడు. డ్రైవర్ చూపిన ఈ నిజాయితీకి స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రయాణికుడికి ఎంతో విలువైన ఫోన్‌ను ఎలాంటి ఆశలు లేకుండా తిరిగి ఇవ్వడం ద్వారా ఆటో డ్రైవర్ తన మంచితనాన్ని, నిజాయితీని చాటుకున్నాడు. ఇలాంటి మంచి మనసున్న వ్యక్తులు సమాజానికి ఆదర్శమని స్థానికులు అభినందించారు.

# వ్యాధి నిరోధక టీకాలతో జీవాలకు వ్యాధులు దూరం..

❑ కోటగిరి మండల పశువైద్యాధికారి సురేష్ కుమార్

కోటగిరి, మార్చి 12 (జన సంఘర్షణ )



పశువులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు చేయిస్తే మూగ జీవాలకు వ్యాధులు దరి చేరవని కోటగిరి మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ అన్నారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేస్తున్నామని ఆయన తెలిపారు. కోటగిరి మండలంలోని వలాభపూర్ గ్రామంలోని పశువులకు గురువారం ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు చేశామన్నారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ రొట్టె పుష్పవతి ప్రారంభించారు.. ఈ సందర్భంగా సర్పంచ్ పుష్పవతి మాట్లాడుతూ గ్రామాల్లో పశువులకు డాక్టర్లు చేసే గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా చేయించాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పాడి పశువులతో రైతులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయిలు, విఠల్ పటేల్, పశు వైద్య సహాయకులు సుధీర్, సిబ్బంది భూమేష్, రైతులు పాల్గొన్నారు.

# పేదింటి పెళ్లికూతురికి పుస్తె మట్టల అందజేత

❑ టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

మార్చ్ 12 జన సంఘర్షణ



ఈరోజు కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన గద్దె లహరి తల్లిదండ్రులు లేనందున ఇంట్లో పరిస్థితి బాగలేనందున పెళ్లికూతురి అక్క గద్దె హారతి కుటుంబ సభ్యులు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని కోరగా వెంటనే స్పందించి పెళ్లికి సంబంధించిన పుస్తె మట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, మాజీ కౌన్సిలర్లు పిడుగు మమత, తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు

❑ బాసర మండల విద్యాధికారి జి. మైసాజీ

బాసర, మార్చ్12 (జన సంఘర్షణ)



పదో తరగతి వార్షిక పరీక్షలకు విస్తృత ఏర్పాటు చేసినట్లు బాసర మండల విద్యాధికారి జి. మైసాజీ తెలిపారు. ఈనెల 14 నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు బాసరలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖలతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్, ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందన్నారు. మండలంలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న 190 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరిగిందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయడంతో పాటు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య వైద్య శాఖ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. అదేవిధంగా పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు తాగునీటి సౌకర్యంతో పాటు తగిన ఫర్నిచర్, టాయిలెట్లు, విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షలలో పారదర్శకత కొరకు సీసీ కెమెరాలు అమర్చడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు పాఠశాలలో హాల్ టికెట్లను సైతం పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరుకావాలని విద్యార్థులకు సూచించారు.

# పోక్సో చట్టాలపై విద్యార్థులకు అవగాహన నిర్వహించిన టౌన్ 4 ఎస్‌హెచ్‌ఓ

నిజామాబాద్ మార్చి 12 (జన సంఘర్షణ )




నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా టౌన్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని బోర్గం గ్రామం లోని ప్రభుత్వ హైస్కూల్ యందు ఫోక్సో చట్టాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో టౌన్ ఫోర్ ఎస్‌హెచ్‌ఓ సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ చిన్న వయసు నుంచే పిల్లలు ఎవరైనా తాకినప్పుడు అది ఏ ఉద్దేశంతో చేస్తున్నారో గుర్తించాలని షీ టీం సభ్యులు వివరించారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే భయపడకుండా తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. మైనర్లపై జరిగేటటువంటి లైంగిక వేధింపుల నుండి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫోక్సో చట్టం గురించి షీటీం సిబ్బంది క్షుణ్ణంగా వివరించారు. ఈ చట్టం కింద నేరస్తులకు పడే కఠిన శిక్షల గురించి అవగాహన కల్పించారు. బాధితులకు అండగా ఉండేందుకు నిజామాబాద్ భరోసా సెంటర్ అందించే ఉచిత కౌన్సెలింగ్ వైద్య, న్యాయ, సహాయం గురించి భరోసా సెంటర్ ప్రతినిధులు తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే వెంటనే డయల్ 100 లేదా షీ టీం వాట్సాప్ నెంబర్‌కు సమాచారం అందించాలి అని సూచించారు. మీ రక్షణే మా ప్రాధాన్యత అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఫోర్ ఎస్ ఐ సందీప్ , భరోసా సెంటర్ అధికారి రోజా, షీ టీం ఇన్చార్జ్ ఆర్ఎస్ఎస్ స్రవంతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం సంసిద్ధులవ్వాలి

- హనుమాన్ జంక్షన్ లోని హనుమాన్ ఆలయంలో నిర్వహించిన నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్, మార్చ్ 12 ( జన సంఘర్షణ )



హిందూ ధర్మం కాపాడడం కోసం హిందూ సైన్యమంతా ఏకమై మన సనాతన హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన అవసరం ప్రతి ఒక్క హిందువుపై ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. హిందువులు వారి వారి ఇష్టానుసారంగా వివిధ పార్టీలలో ఉన్నప్పటికీ వారి అంతిమ లక్ష్యం మాత్రం హిందూ ధర్మాన్ని కాపాడాల్సిందిగా ఉండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వినాయక్ నగర్ లోని హనుమాన్ జంక్షన్ లో గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఒకప్పుడు ఇందూరులోని వినాయక్ నగర్ లో ప్రత్యేకంగా ఏర్పడిన ఈ హనుమాన్ ఆలయం వల్ల ఈ ప్రాంతం హనుమాన్ జంక్షన్ గా పిలువ పడుతుందని అన్నారు. అది ఈ ఆలయానికి ఉన్న గొప్పతనం అని పేర్కొన్నారు. ఈ ఆలయ నిర్మాణంలో భాగంగా ఇక్కడి ప్రాంత వాసులు ముందుకు వచ్చి ఒక్కొక్కరి వద్ద చెందాలు జమ చేసి 54 ఫీట్ల భారీ హనుమాన్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారని ఇది ఇందూరుకే గర్వ కారణమని కొనియాడారు. నిజామాబాద్ లోని ప్రముఖ ఆలయాలలో ఈ ఆలయం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. అఖిలభారత హనుమాన్ దీక్ష పీఠాధిపతులు దుర్గాప్రసాద్ స్వామీజీ మంగళ శాసనములతో హనుమాన్ దీక్ష స్వాములకు ప్రతినిత్యం బిక్ష (అన్నదాన ప్రసాదం) చేయబడుతుందన్నారు. ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులకు ఎమ్మెల్యే తన స్వహస్తాలతో భోజనాన్ని వడ్డించారు.

# నూతన వధూవరులు శ్వేత నరేష్ వివాహ వేడుకలు

**- పాల్గొని ఆశీర్వదించిన భాష.**

హైదరాబాద్,మార్చి 12 (జన సంఘర్షణ):



నిజాంపేట్ లోని కొలన్ రాఘవ రెడ్డి గార్డెన్స్ లో జరిగిన శ్వేత నరేష్ వివాహ వేడుకలో సూర్య ఉదయం తెలుగు దినపత్రిక తెలంగాణ ఎడిటర్ భాష, స్థానిక విలేకరులు క్రాంతి, బాల, సునీల్, అన్వేష్ తో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా భాష మాట్లాడుతూ నూతన వధూవరులు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సురేష్, జీత్తు, రాము, బాబు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి పాలన కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారుల బాధ్యతారాహిత్యం తోనే పనులు నత్తనడకన నడుస్తున్నాయి

- పరిసరాల పరిశుభ్రత బాగుంటేనే ప్రభుత్వం అనుకున్న ప్రగతి సాధించవచ్చు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 12 ( సంఘ సంఘర్షణ )





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మార్చి 6 నుండి జూన్ 12 వ తేదీ వరకు చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జిల్లాలో విజయవంతం చేయడం కొరకు జిల్లా కలెక్టర్ ఒక ప్రణాళికతో ముందుకు వెళుతున్నప్పటికీ ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి చిత్తశుద్ధితో పనిచేయడం లేదని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. కేవలం కలెక్టర్ మాత్రమే ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు ప్రభుత్వం నుండి కావలసిన వసతులు సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తున్నప్పటికీ ఆయా శాఖలో ఉన్నతాధికారులు మాత్రం కిందిస్థాయి సిబ్బందికి కార్యక్రమ పనులు అప్పజెప్పి చేతులు దులుపుకోవడం విచారకరమన్నారు. అన్ని శాఖల ముఖ్య అధికారులు కలసికట్టుగా పనిచేస్తేనే జిల్లా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు పూర్తిస్థాయిలో జిల్లాలో ఉన్న గ్రామీణ,పట్టణ ప్రాంతాల ప్రజలలోకి చేరకపోవడం ఉన్నతాధికారుల బాధ్యతారహితమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ ఉన్నప్పటికీ ఆయా శాఖలలో ఉన్న ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్ల కిందిస్థాయి సిబ్బంది సేవలు గుర్తించకపోవడం విచారకరమన్నారు. ప్రజా పాలన ప్రగతి పాలన అంటే సమాజ అభివృద్ధి అని మరీ ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని ఇందులో పరిసరాల పరిశుభ్రత ఎక్కడ కూడా కనిపించడం లేదన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రగతి సాధించినట్లని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆ దిశగా సానిటేషన్ అధికారులు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. అలాగే ఈ కార్యక్రమం ప్రణాళిక బద్ధంగా జరగడంలేదని ఎమ్మెల్యే అన్నారు. నిజామాబాద్ నగర శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్‌లో నిర్వహించిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజా ప్రతినిధుల అవగాహన సదస్సులో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై పలు అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకోవచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రజలకు ప్రభుత్వ పథకాల అమలు పారదర్శకంగా జరగాలని,నగర అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, నగర మేయర్ ఉమా రాణి, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

- గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు భాగస్వాములు కావాలి
- పంచాయతీ రాజ్‌లో సమూల మార్పులు తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే
- గ్రామస్థాయిలో సర్వాధికారాలు సర్పంచులదే
- సర్పంచులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే

నిజామాబాద్, మార్చ్ 12 ( జన సంఘర్షణ )



పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రస్తుతం పటిష్టంగా కొనసాగడానికి ప్రధాన కారణం గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సమూల మార్పులే అని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా గురువారం డిచ్ పల్లి శివారులోని అమృత్ గార్డెన్ లో జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై...ప్రారంభించారు. అంతకు ముందు రాష్ట్ర గేయాన్ని ఆలపించి,జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుంది కాబట్టి గ్రామస్థాయిలో సర్పంచులు సమర్థవంతంగా పనిచేసినప్పుడే రాష్ట్రం,దేశం అభివృద్ధి పథంలో నడిచేందుకు వీలుంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, ఇతరత్ర అభివృద్ధి పథకాలను గ్రామస్థాయిలో అమలు చేసే బాధ్యత సర్పంచులదేనని పునరుద్ఘాటించారు. గ్రామస్థాయిలో అంగన్వాడీ కేంద్రాలు,మహిళా భవనాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ అనేది సర్పంచుల ప్రథమ కర్తవ్యమని గుర్తు చేశారు. గ్రామ ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉండాలని ,ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి విషయంలో పార్టీలకు తావులేకుండా ముందుకు వెళ్లాలని సూచించారు. గ్రామస్థాయిలో పరిష్కారానికి యోగ్యమైన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని పరిష్కారం కానీ సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే తప్పకుండా వాటిని పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచుల్లో అధిక శాతం మహిళలు, యువ నాయకులే ఉన్న నేపథ్యంలో అందరు కష్టపడి ప్రజా పాలన చేస్తే..మంచి రాజకీయ భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ రాష్ట్ర చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మునిపెల్లి సాయిరెడ్డి,పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, డిఆర్డీఓ పిడి సాయి గౌడ్, డిపీఓ శ్రీనివాస్ రావు, డిఎల్పిఓలు ఆయా మండలాల ఎంపీడిఓ, ఎంపిఓలు పంచాయతీరాజ్ అధికారులతో పాటు నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హత్యారాజాకీయలను అస్సలు సహించము: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

- మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి హత్య అత్యంత దురదృష్టకరం
- హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే
- ఇమ్మడి గోపి పార్థివదేహానికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే
- దోషులను కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశం
- రేపు స్వగ్రామంలో ఇమ్మడి గోపి అంత్యక్రియలు

నిజామాబాద్, మార్చ్ 12 ( జన సంఘర్షణ )



నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఇందల్వాయి మండలం లింగాపూర్-గౌరారం శివారులో జరిగిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి దారుణ హత్య దురదృష్టకరమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని నిజమాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి అన్నారు. హత్యగావించబడిన ఇమ్మడి గోపి పార్థివదేహాన్ని గురువారం సాయంత్రం వారి గ్రామానికి వెళ్లి సందర్శించారు. ఆయన పార్థివదేహం వద్ద పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి



మనోధైర్యం చెప్పారు. ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మీడియా తో మాట్లాడుతూ.. పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ, రాష్ట్రస్థాయి నాయకుడు ఇమ్మడి గోపి హత్య వార్త తనను తీవ్రంగా కలిచివేసి ందన్నారు. పార్టీలో చురుకుగా పాల్గొంటూ.. తన గెలుపు కోసం పని చేశా రని స్మరించుకున్నారు. బ ుధవారం రాత్రి పదిగంటల ప్రాంతంలో ఈ ఘటన జరగగా, అప్పటి నుండే నగర సిపి ద్వారా వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకున్నట్లు తెలిపారు. దోషులు ఎవరైనా సరే కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు దర్యాప్తు ప్రక్రియను నిష్పక్షపాతంగా చేపట్టాలని పోలీసులకు తెలిపారు. తెలంగాణలో హత్యారాజకీయాలను అస్సలు సహించేది లేదన్నారు. కాగా ఇమ్మడి గోపి అంత్యక్రియలు శు క్రవారం స్వగ్రామం గౌరారం గ్రామ పంచాయతీ లింగాపూర్ లో జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఇందల్వాయి, డిచ్ పల్లి మండలాల పార్టీ అధ్యక్షులు నవీన్ గౌడ్, అమృతాపూర్ గంగాధర్ ఆయా గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు జవాబుదారీగా నిలుస్తూ మెరుగైన సేవలు అందించాలి

◆ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల అవగాహన సదస్సులో కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, మార్చి 12 ( జన సంఘర్షణ )

అభివృద్ధికి పాటుపడతారనే నమ్మకంతో గెలిపించిన ప్రజలకు జవాబుదారీగా నిలుస్తూ, వారికి మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు హితవు పలికారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నూతనంగా ఎన్నికైన నిజామాబాద్ నగర పాలక సంస్థ మేయర్,డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ చైర్ పర్సన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లకు గురువారం నిజామాబాద్ శివారులోని బోర్గం(పి)లో గల భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. అదేవిధంగా అమృతా గార్డెన్ లో సర్పంచ్ లకు అవగాహన సదస్సు జరిగింది.ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల అధికారాలు, విధులు, బాధ్యతల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ, ప్రింటెడ్ మెటీరియల్ ను అందజేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, నగర మేయర్ కే. ఉమారాణి, డిప్యూటీ మేయర్ సల్మా తహసీన్ తదితరులు ఈ సదస్సులలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ....హక్కులు, అధికారాలతో పాటు బాధ్యతలను సైతం సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నూతనంగా ఎన్నికైన స్థానిక సంస్థల సభ్యులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గుర్తిస్తూ,వాటి పరిష్కారం కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాలికను రూపొందించుకోవాలని, తద్వారా సంబంధిత అధికారులు, సిబ్బందితో నిర్దేశిత పద్ధతిలో సమస్యల పరిష్కారానికి కృషి చేయవచ్చని తెలిపారు. అధికారుల నుండి సరైన సహకారం అందని పక్షంలో తమ దృష్టికి తేవాలని, జిల్లా యంత్రాంగం తప్పక సహకరిస్తుందని కలెక్టర్ భరోసా కల్పించారు. అధికారాలు, హక్కుల గురించి స్పష్టమైన అవగాహన కలిగి ఉన్నప్పుడే బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించగల్గుతారని అన్నారు. ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు వచ్చాయి. అని మాత్రమే కాకుండా ప్రజలకు తాము ఏమేరకు సేవలు అందించగలిగాము అని ఎవరికివారు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న వనరుల ద్వారా స్థానిక సంస్థలకు ఆదాయ మార్గాలను పెంపొందించుకోవాలని సూచించారు. అన్ని రంగాలలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలనే సదుద్దేశ్యంతో స్థానిక సంస్థలలో మహిళలకు ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని మహిళా కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్ లు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని, గ్రామాలు, వార్డులలో సమర్ధవంతంగా సేవలు అందించాలని హితవు పలికారు. కుటుంబ సభ్యుల జోక్యానికి అవకాశం ఇవ్వకుండా, సొంత నిర్ణయాలతో గౌరవాన్ని పెంపొందించుకోవాలని, ఇది భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులకు ఆస్కారం కల్పిస్తుందని అన్నారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వయంతో వార్డుల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులపై ఉందని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏవైనా లోటుపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. నిధులు,విధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు.అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ....ప్రజలకు సేవ చేయాలనే ప్రగాఢ సంకల్పంతో ముందుకు సాగాలని అన్నారు.ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో అందరిని భాగస్వాములు చేస్తూ,ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా చొరవ చూపాలన్నారు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ....ప్రజల అవసరాలను గుర్తిస్తూ,ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులపై ఉందని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ సదస్సులలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డీపీఓ శ్రీనివాస్ రావు, డీఆర్డీఓ సాయాగౌడ్, డీఈఓ అశోక్, ఏ.ఓ రాజబాబు, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ చైర్ పర్సన్లు, వైస్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.





# అనుచరుడి పాడమోసి కడసారి వీడ్కోలు పలికిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

ఖమ్మం సింగరేణి. ప్రతినిధి: (జన సంఘర్షణ)



సింగరేణి మండలం పాత కమలాపురం గ్రామ సర్పంచ్, సీనియర్ నాయకుడు తేజావత్ బాబురావు గుండెపోటుతో మరణించడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. కొద్దిసేపటి క్రితం అస్వస్థతకు గురైన బాబురావుని ఖమ్మంలోని ఆరోగ్య హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశారు. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఖమ్మం ఆరోగ్య హాస్పిటల్‌కు చేరుకొని బాబురావు భౌతిక దేహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తేజావత్ బాబురావు గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేసిన ప్రజానాయకుడని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ముందుండి పనిచేసిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. బాబురావు మరణం గ్రామానికి, పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాబురావు సేవలను స్మరించుకుంటూ పలువురు నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు , బానోత్ రామ్మూర్తి , పమ్మి అశోక్ , సింగరేణి మండల ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ , అలాగే స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బాబురావు మృతితో పాత కమలాపురం గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని ఆయనకు కడసారి నివాళులు అర్పిస్తున్నారు.

# చెత్తలో పడేసిన జగన్న తోడు గుర్తింపు కార్డులు, ట్యాగులు

నాగలాపురం, మార్చి 12 ( జన సంఘర్షణ )



గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం 2020 సంవత్సరంలో జగనన్న తోడు అనే పథకాన్ని ప్రారంభించింది. ఇది చిన్న చిన్న వ్యాపారస్తులు, సాంప్రదాయ చేతి వృత్తులవారికి సంవత్సరానికి రూ.10,000–13,000 వరకు వడ్డీ లేని, పూచికత్తు లేని వర్కింగ్ క్యాపిటల్ రుణాలను అందిస్తుందని అప్పట్లో వైసీపీ ప్రభుత్వం భారీగా ప్రచారం చేసుకుంది. ఈ పథకం లబ్దిదారులకు అప్పట్లో ప్రభుత్వం గుర్తింపు కార్డులు, ట్యాగులు సరఫరా చేసింది. అప్పట్లో వాటిని పంపిణీ చేసేందుకు అధికారులు ప్రయత్నించారు. అయితే మెజారిటీ లబ్ధిదారులు ఈ గుర్తింపు కార్డులను, ట్యాగులను తీసుకునేందుకు ముందుకు రాలేదు. పంచాయతి అధికారులు, సిబ్బంది వాటిని జ్ఞాపకర్థంగా కార్యాలయం లోనే ఉంచుకున్నారు. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మేల్కొన్న పంచాయతీ అధికారులు ఈ ట్యాగులు కార్డులను గురువారం పంచాయతి కార్యాలయ ఆవరణలో పారబోశారు. కాగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం రోజునే మాజీ సీఎం జగన్ ఫోటోలతో కూడిన కార్డులు, టాగ్ లు పడేయడంపై వైసీపీ అభిమానులు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# గ్యాస్ సరఫరాకు సంబంధించి ఎలాంటి వదంతులు నమ్మవద్దు

◆ జిల్లాలో గ్యాస్ నిల్వలు తగినంతగా నిల్వ ఉన్నాయి: జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు

తిరుపతి, మార్చి 12 ( జన సంఘర్షణ )



ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావం వలన గృహ అవసరాలకు సంబంధించిన గ్యాస్ నిల్వలు కొరత విషయంలో ఎలాంటి వదంతులు నమ్మవద్దని జిల్లాలో తగినంతగా గ్యాస్ నిల్వలు ఉన్నాయని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల తో గ్యాస్ నిల్వల పై జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావం వలన గృహ అవసరాలకు సంబంధించిన గ్యాస్ నిల్వలు కొరతకు ఎలాంటి వదంతులు నమ్మవద్దని తగినంతగా గ్యాస్ నిల్వలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో గ్యాస్ సరఫరా సజావుగా అందరికీ చేయడం జరుగుతుందని అన్నారు. గృహ అవసరాలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యాలను ఆదేశించారు. గృహ అవసరాలతో పాటు వసతి గృహాలకు తగినంత గ్యాస్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శేషాచలం రాజు, డిప్యూటీ తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను తనిఖీ చేసిన కలెక్టర్

◆ మైనర్ బాలికతో కిచెన్‌లో పనులు చేయిస్తుండడం పట్ల ఆగ్రహం
◆ కళాశాల ప్రిన్సిపాల్ కు షోకాజ్ నోటీసు జారీ
◆ సదరు బాలికను పాఠశాలలో చేర్పించాలని అధికారులకు ఆదేశం



నిజామాబాద్, మార్చి 12 ( జన సంఘర్షణ )

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగారంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కిచెన్, డైనింగ్ హాల్ లను సందర్శించి నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. విద్యార్థినుల కోసం వండిన అన్నం, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. కిచెన్ శుభ్రంగా ఉంచుకోవాలని, లేని పక్షంలో ఈగలు, దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. కాగా కిచెన్ లో మైనర్ బాలిక (16) పనులు చేస్తుండడాన్ని గమనించిన కలెక్టర్, ఆమె గురించి వాకబు చేశారు. తన పెద్దమ్మతో కలిసి గత కొన్ని రోజులుగా కిచెన్ లో వంట పనులలో సహాయం చేస్తున్నానని సదరు బాలిక కలెక్టర్ కు తెలిపారు. దీంతో కలెక్టర్ కళాశాల నిర్వాహకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువుకునే వయస్సు కలిగిన మైనర్ బాలికతో ప్రభుత్వ విద్యా సంస్థలో ఎలా పనులు చేయిస్తున్నారని నిలదీశారు. దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి, కళాశాల ప్రిన్సిపాల్ సయ్యదా జైనబ్ కు షోకాజ్ మెమో జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చక్కగా చదువుకోవాలని, ప్రభుత్వ పరంగా అన్ని వసతులు కల్పిస్తామని బాలికకు కలెక్టర్ భరోసా కల్పించారు.బాలికను సమీపంలోని పాఠశాలలో చేర్పించి, ఉచిత విద్యా, వసతి అమలయ్యేలా చూడాలని సీ.డీ.పీ.ఓ, ఎం.ఈ.ఓలను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ డిగ్రీ విద్యార్థినులకు కొద్దిసేపు వివిధ అంశాలపై బోధన చేశారు. చక్కగా చదువుకుని ఉన్నత విద్యను పూర్తి చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఈ దశలో చదువును ఆపకూడదని మార్గనిర్దేశం చేశారు.

# గోవింద్ పేట్ పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్

నిజామాబాద్, మార్చి 12 (జన సంఘర్షణ )

ఆర్మూర్ మండలం గోవింద్ పేట్ లో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయా విభాగాలను సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును గమనించారు. అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వైద్యులు, సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. వివిధ వార్డులను



సందర్శించి రోగులకు కల్పిస్తున్న సదుపాయాలను గమనించారు.బ్లడ్ శాంపిల్స్ సేకరిస్తూ, మధుమేహం, మలేరియా వంటి వ్యాధుల నిర్ధారణ, వాటి బారిన పడిన వారికి అందిస్తున్న చికిత్సల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. కాగా, పీ.హెచ్.సీలో గురువారం రోజున ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న కలెక్టర్, ఆయా విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు శిబిరానికి హాజరయ్యారా అని ఆరా తీశారు. ఈ తరహా ప్రత్యేక శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ముందస్తుగానే సమాచారం చేరవేయాలని సూచించారు. ఆర్థోపెడిక్, గైనిక్, డెంటిస్ట్, జనరల్ ఫిజీషియన్ తదితర విభాగాల ద్వారా ప్రత్యేక శిబిరంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కస్తుర్బాగాంధీ, జ్యోతిబాపూలె విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలలో కూడా క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన –ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన కార్యక్రమాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ తదితరులు ఉన్నారు.

## వేసవిలో వడదెబ్బ నివారణకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలి :డా. విజయ్కుమార్ మడుగుల

**-కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్య సూచనలు**



**కల్వకుర్తి :**
రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ ప్రమాదం నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సురక్షా బహుళ వైద్యశాల (డాక్టర్ బి.వి.కే లైఫ్కేర్ విభాగం)కు చెందిన కన్సల్టెంట్ ఫార్మకాలజిస్ట్ డా. విజయ్కుమార్ మడుగుల సూచించారు. వేసవి కాలంలో తీవ్ర ఎండలు మరియు అధిక ఉష్ణోగ్రతల ప్రభావంతో శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం వల్ల వడదెబ్బ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, రైతులు, నిర్మాణ కార్మికులు మరియు ఎక్కువసేపు బయట పనిచేసే వారు ఈ సమస్యకు ఎక్కువగా గురయ్యే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వడదెబ్బ నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు అత్యవసరం లేకపోతే బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు తలపై టోపీ లేదా గుడ్డ కప్పుకోవడం, గొడుగు ఉపయోగించడం వంటి జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ప్రతిరోజు కనీసం మూడు నుంచి నాలుగు లీటర్ల వరకు నీరు తాగాలని, మజ్జిగ, కొబ్బరి నీరు, పండ్ల రసాలు వంటి ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరానికి తగిన తేమ లభించి వడదెబ్బ నుంచి రక్షణ పొందవచ్చని వివరించారు. అలాగే తేలికపాటి ఆహారం తీసుకోవడం, ఎండలో ఎక్కువసేపు ఉండకుండా చూసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు. వడదెబ్బ లక్షణాలుగా తలనొప్పి, తల తిరగడం, అధిక అలసట, వాంతులు, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని డా. విజయ్కుమార్ మడుగుల సూచించారు. ప్రజలు వేసవి కాలంలో తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఈ జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు.

## కాలువల శుభ్రతతో ప్రజారోగ్యం

**-సర్పంచ్ జర్పుల దేవి**



**కొత్తగూడెం :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలంలోని అశోక్ నగర్ కాలనీ గ్రామ పంచాయతీలో గురువారం ఉదయం 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా కొమరయ్య కాలనీలో డ్రైను కాలువలను సర్పంచ్ దేవి పరిశుభ్రం చేయించారు. ప్రజల ఆరోగ్యం పరిశుభ్రత ప్రధాన లక్ష్యంగా తీసుకుని కాలువలలో పేర్కొన్న చెత్త మురుగు నీటిని తొలగించి శుభ్రంగా మార్చే కార్యక్రమం చేపట్టారు. నిల్వ నీటి సమస్యలను నివారించి, పారిశుద్ధ్యన్ని మెరుగుపరచడమే ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవి కాలనీవాసులు పాల్గొన్నారు.

## కోహెడ మండలంలో అక్రమ ఇసుక రవాణాపై దాడులు

**-మూడు ట్రాక్టర్లు సీజ్**

**- ఒక్కో ట్రాక్టర్కు జరిమానా విధింపు**



**కోహెడ :**
సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లపై రెవెన్యూ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల నుంచి అందిన ముందస్తు సమాచారంతో కోహెడ తహసీల్దార్ ఆధ్వర్యంలో మండల పరిధిలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కూరెళ్ళ గ్రామ పరిధిలోని మోయ తుమ్మెద వాగు వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాగు నుంచి ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించిన అధికారులు వెంటనే ట్రాక్టర్లను సీజ్ చేశారు. అక్రమంగా ఇసుక రవాణా చేసినందుకు గాను ప్రతి ట్రాక్టర్పై 15 వేల రూపాయల చొప్పున జరిమానా విధించారు. జరిమానా చెల్లించిన అనంతరం ట్రాక్టర్లలో ఉన్న ఇసుకను తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అన్లోడ్ చేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా వాగులు, నదుల నుంచి ఇసుకను తరలించడం చట్ట విరుద్ధమని తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ దాడుల్లో తహసీల్దార్తో పాటు స్థానిక రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. అక్రమ ఇసుక రవాణాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఇటువంటి తనిఖీలు మరింతగా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## వడ్డి లో 41 రకాల విత్తనాల పంపిణీ




**న్యాల్కల్ :**
న్యాల్కల్ మండలంలోని వడ్డి గ్రామంలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ ఆధ్వర్యంలో గురువారం ఫీల్డ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్వి 41 రకాల విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారి అవినాష్ శర్మ మాటాడారు.

## విద్యార్థుల దాహార్తి తీర్చేందుకు ఎస్.ఎస్.సి 2009-10 విద్యార్థులు పాఠశాలకు కూల్ వాటర్ క్యాన్ల బహుకరణ..

**ఉచితంగా ప్యూరిఫైడ్ వాటర్ అందిస్తా.. గ్రామ ఉపసర్పంచ్ పిట్టల రాజేశ్వరి శ్రీనివాస్**





**కోరుట్ల :**
కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ 2009, 2010 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు వేసవి కాలం దృశ్య పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల దాహార్తి తీర్చేందుకు కూల్ వాటర్ క్యాన్లను గురువారం బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఎస్.సి 2009, 2010 బ్యాచ్ విద్యార్థులు మాట్లాడుతూ... పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్ మాట్లాడుతూ.... చదువుతోనే భవిష్యత్తు మారుతుందని తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందన్నారు. వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ వర్గం వెంకటేష్ మాట్లాడుతూ "పదవ తరగతి" విద్యార్థుల జీవితానికి మూల స్తంభం లాంటిదని పట్టుదల క్రమశిక్షణ అలవర్చుకుని శ్రద్ధగా చదువుకొని పదవ తరగతిలో మంచి ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణత సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎస్.ఎస్.సి 2019-10 బ్యాచ్ విద్యార్థుల సేవా కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. అనంతరం గ్రామ ఉపసర్పంచ్ పిట్టల రాజేశ్వరి శ్రీనివాస్ మాట్లాడుతూ... పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల దాహార్తి తీర్చేందుకు ఉచితంగా ప్యూరిఫైడ్ వాటర్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.సి 2009, 2010 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు బర్కం వెంకటేష్ (ఆర్మీ జవాన్), బర్కం ప్రణీత్, చల్ల ప్రశాంత్, చల్ల రాకేష్, పిట్టల గణేష్, చెక్కపల్లి శివప్రసాద్, ఓరుగంటి గణేష్, పిట్టల అనిల్, తోట మహేశ్, కొత్తపల్లి రాజశేఖర్ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్ ప్రభుత్వ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 163 నిషేధాజ్ఞల అమలు

**-సిద్దిపేట జిల్లాలో 82 పరీక్షా కేంద్రాల పరిధిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు**



**సిద్దిపేట :**
సిద్దిపేట జిల్లావ్యాప్తంగా మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పరీక్షలు ప్రశాంతంగా మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. జిల్లాలో మొత్తం 82 పరీక్షా కేంద్రాల పరిధిలో పరీక్షల సమయంలో ప్రత్యేక నిషేధాజ్ఞలు అమలు చేయనున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం చుట్టూ 500 మీటర్ల పరిధిలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 163వ సెక్షన్ అమలులో ఉండనుంది. పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపారు. ఈ నిషేధాజ్ఞల ప్రకారం పరీక్షా కేంద్రాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడడం పూర్తిగా నిషేధించబడింది. అలాగే పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ కేంద్రాలు పరీక్షల సమయంలో తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు. ఆయుధాలు, కర్రలు లేదా ఇతర ప్రమాదకర వస్తువులను తీసుకురావడం కూడా నేరంగా పరిగణించబడుతుందని పోలీసులు హెచ్చరించారు. అయితే విధుల్లో ఉన్న పోలీసులు, సైనిక సిబ్బంది, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు మరియు అంత్యక్రియల ఊరేగింపులకు మాత్రమే ఈ నిషేధాజ్ఞల నుంచి మినహాయింపు ఉంటుందని స్పష్టం చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా తగిన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన సూచించారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సర్పంచ్ ఈసం కళ్యాణి







**కొత్తగూడెం :**
లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగు గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొన్ని ఏరియాలలో విద్యుత్ స్తంభాలు లేక చీకటిలో చాలా ఇబ్బందులు పడుతున్నాం అని ప్రజల సమస్యలు తెలుసుకొని గెలిచిన వెంటనే సర్పంచ్ ఈసం కళ్యాణి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా దృష్టికి తీసుకువెళ్లగా పరిశీలించి స్పందించాల్సిందిగా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు ఏడిఈ రఘురామయ్య, ఏఈ శ్రీకాంత్, లైన్మెన్ రాధాకృష్ణ ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి పేద ప్రజల కష్టాలు చూసి చలించి పోయిన అధికారులు గురువారం రోజు కరెంటు పోల్స్ వేసి లైన్ లాగడం జరిగింది. సర్పంచ్ ఈసం కల్యాణ వెంటనే వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. పేద ప్రజల కష్టాలు చూసి వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారుల తీరుపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కారం అయ్యేలా కృషి చేసిన ఎమ్మెల్యే గారికి, సాబీర్ పాషా గారికి, విద్యుత్ శాఖ అధికారులకు, సర్పంచ్ ఈసం కళ్యాణి మరియు బాధిత ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాకూబ్ పాషా, ప్రశాంత్ నగర్ వార్డ్ నెంబర్ బిల్లా, సిపిఐ నాయకులు ఈసం రాము, మెరుపు రమేష్,సాదిక్,నయీమ్,రేష్మ, తాహెరా,శర్మ,తదితరులు పాల్గొన్నారు.

## మల్లికుదుర్ల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**-35 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు అందజేసిన దాతలు**





**వేలేరు :**
హనుమకొండ జిల్లా వేలేరు మండల పరిధిలోని మల్లికుదుర్ల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన మల్లికార్జున ఎరువుల దుకాణ యజమానులు బొజ్జ రాజు యాదవ్, బొజ్జ మల్లికార్జున్ యాదవ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 35 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నులు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం మల్లికుదుర్ల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నులు అందజేస్తూ వస్తున్నామని తెలిపారు.

# సమాజ మార్పు కోసం విద్య కీలకం

**విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు అందజేత**

**ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదవాలి**

**- జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్**



**జహీరాబాద్:**
జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకల్లో భాగంగా గురువారం జహీరాబాద్ శ్రీ సరస్వతి శిశు మందిర్ హైస్కూల్లో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. సమాజంలో మంచి మార్పు రావాలంటే విద్య కీలకమని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుతూ తన లక్ష్యాన్ని సాధించాలన్నారు.తమ జన్మదినాన్ని సామాజిక సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి తమ పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, రమాదేవి , రేణుక, పూజా, విద్యార్థులు పాల్గొన్నారు

# చైతన్యం ద్వారానే వినియోగదారుల మోసాలను అరికట్టవచ్చు



**హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

**ప్రజావారధి:**
ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సంద ర్భంగా హనుమకొండ జిల్లా కన్జ్యూమర్ ఇన్ఫర్మేషన్ సెంట ర్ అధ్యక్షుడు డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్ రచించిన వినియోగదారుల హక్కుల చైతన్య కరపత్రికను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆవిష్కరిస్తూ, రతన్ సింగ్ ఠాగూర్ గత 40 సంవత్సరాలుగా వినియోగదారుల హక్కుల కోసం ఎన్నో చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈ కరపత్రంలో ,"వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 2009" వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం మోస మోసపూరిత ప్రకటనలు (ఇందులో పాల్గొన్న సెలబ్రిటీలపై జరిమానా మరియు జైలు శిక్ష తదితరాంశాలు) హానికరమైన కల్తీలు ,ఆన్లైన్ విక్రయాలు మరియు మోసాలను వినియోదారులు ఈ చట్టం ద్వారా తమకు తాము ఎలా కాపాడుకోవాలో సవివరంగా ఈ కరపత్రంలో రూపొందించడం జరిగిందని. మీరు ఈ 78 సం వయసులో కూడా సమాజ చైతన్యవంతమైన కార్యక్రమాలు చేస్తున్నందుకు అభినందిస్తున్నానని ప్రతి ఒక్కరూ వినియోగదారుల చట్టంపై ఆహ్వాన కలిగి మిమ్ములను మీరు రక్షించుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ వరంగల్ జిల్లా ఎన్ఎస్ఎస్ అధికారి మరియు స్టేట్ కన్జ్యూమర్ క్లబ్స్ కోఆర్డినేటర్ కొడిమాల శ్రీనివాసరావు, విజిలెన్స్ కమిటీ మెంబర్ బండ కాళిదాస్, కన్జ్యూమర్ ఆక్టివిటీస్ డాక్టర్ జగదీష్ ప్రసాద్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి కొండేటి నరసయ్య డిమాండ్

**నిధులున్నా చెల్లించకపోవడంపై ఆగ్రహం**



**మాడుగులపల్లి:**
మండలంలోని పాములపాడు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాల ని గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొండేటి నరసయ్య డిమాండ్ చేశారు. గురువారం మాడుగుల పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడా రు.అకౌంట్లో నిధులున్నా వేధింపులు పాములపాడు గ్రామ పంచాయతీ ఖాతాలో కార్మికుల జీతాలకు సరిపడా నిధులు ఉన్నప్పటికీ, నూతన పాలకవర్గం కావాలనే వేతనాలు విడుదల చేయకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోందని నరసయ్య ఆరోపించారు. దీనికి నిరసనగా కార్మికులు ఈరోజు విధుల బహిష్కరణ చేపట్టారని, తమకు రావలసిన వేతనాలు అందే వరకు పనులకు హాజరయ్యే ప్రసక్తి లేదని కార్మికులు తెగేసి చెప్పారని ఆయన పేర్కొన్నారు.తక్షణమే పంచాయతీ కార్యదర్శి,మండల పరిషత్ అధికారి ఈ విషయంలో చొరవ తీసుకోవాలని కోరారు. కార్మికులకు రావలసిన బకాయిలను వెంటనే ఇప్పించాలని, లేనిపక్షంలో పారిశుధ్య పనులు స్తంభించిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.మండల వ్యాప్త సమ్మెకు పాములపాడు కార్మికుల సమస్యను వెంటనే పరిష్కరించకపోతే, నిరసన కార్యక్రమాలను మండలంలోని అన్ని గ్రామాలకు విస్తరిస్తామని ఆయన హెచ్చరించారు. అవసరమైతే సీఐటీయూ ఆధ్వర్యంలో మండల వ్యాప్త సమ్మెకు వెనుకాడబోమని స్పష్టం చేశారు.

# బోధన్ డివిజన్ లో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**బోధన్ : మార్చి 13 జన సంఘర్షణ**

బోధన్ డివిజన్ లొ 11 వ రోజు జరుగుతున్న వ్యాపార వాణిజ్య శాస్త్రం పేపర్ -1,ర రసాయన శాస్త్రం పేపర్ -1 ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పబ్లిక్ పరీక్షల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి టీ. రవి కుమార్ మరియు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ రజియా సుల్తానా ద్వితీయ సంవత్సరం పరీక్షలలో కూడా ఎలాంటి మాస్ కాపీయింగ్ తావులేకాండ పరీక్షలు పక్కడబందీగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లకు, డిపార్ట్మెంటల్ మెంటల్ ఆఫీసర్ లకు నిర్వహించాలని అదేశించారు..

బోధన్ డివిజన్ లోని గురువారం రోజున 12 పరీక్ష కేంద్రాలలో 4412 విద్యార్థులకు గాను విద్యార్థులు 4247 హాజరయ్యారు
168 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారు
జెనరల్ స్ట్రీమ్ విభాగం లో ప్రథమ సంవత్సర పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి టి. రవి కుమార్ తెలిపారు.



# రంజాన్ సందర్భంగా బట్టల తోఫాల పంపిణ

**-ముస్లిం సోదర సోదరీమణులకు తోఫాలు**
**అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**
**-పండుగ ప్రేమ,ఐక్యత, సేవాభావానికి ప్రతీక : ఎమ్మెల్యే**

**ఉప్పల్:**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్లోని మసీద్ ఈ నూర్ ఈ మదీనా వద్ద ముస్లిం సోదర సోదరీమణులకు బట్టల తోఫాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మరియు రాష్ట్ర మైనారిటీ నాయకులు బద్రుద్దీన్తో కలిసి బట్టల తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొని తోఫాలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైన కాలమని పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, సేవా కార్యక్రమాలతో ఈ నెల ప్రత్యేకతను సంతరించుకుంటుందని తెలిపారు. రంజాన్ పండుగ ప్రేమ, ఐక్యత, పరస్పర సహకారం మరియు సేవాభావానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.సమాజంలోని ప్రతి వర్గం ప్రజలు పరస్పరం సోదరభావంతో కలిసి జీవించాలనే సందేశాన్ని రంజాన్ పండుగ ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ పవిత్ర మాసంలో అవసరమైన వారికి సహాయం చేయడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. పేద మరియు అర్హులైన కుటుంబాలకు బట్టల తోఫాలను అందించడం ద్వారా రంజాన్ పండుగ ఆనందాన్ని పంచుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. ప్రతి కుటుంబం ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పలువురు ముస్లిం మత పెద్దలు మరియు స్థానిక నాయకులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఐక్యతను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు హనీఫ్, కబ్రస్థాన్ కమిటీ అధ్యక్షుడు అబ్బో భాయ్, కమిటీ సభ్యులు అల్తాఫ్, షఫీ, గౌస్, హనీఫ్,



అక్తర్, బాబా, ఫరీద్ పాల్గొన్నారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండలరెడ్డి, కోకొండ జగన్, జల్లి మోహన్, బాణాల నారాయణరెడ్డి, మాస శేఖర్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, శ్యామ్, బాలు, మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరీమణులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co